
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
5
కామారెడ్డి
జిల్లా వార్తలు
సోమవారం 12 మే 2025
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.6 । కనిష్ఠం 26.8



నేటి నుంచి మార్కండేయ ఉత్సవాలు

గాంధారి, మే 11(ఆంధ్రజ్యోతి): గాంధారి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఆలయ విగ్రహ, ధ్వజ శిఖర ప్రతిష్ఠ ఉత్సవాలను సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పద్మశాలి కులస్తులు తెలిపారు. సోమవారం యాగ సంకల్పం, గణపతి పూజ నిర్వహించబడుతుందని, బుధవారం వరకు ప్రతిరోజూ అన్న ప్రసాద వితరణతో పాటు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

డేంజర్ జోన్‌లో.. భూగర్భ జలాలు



కామారెడ్డిలో అడుగంటిన బావిలోని నీరు

కామారెడ్డి, మే 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోవడంతో డేంజర్ జోన్‌లోకి వెళ్లింది. రోజురోజుకూ భూగర్భ జలాలు అడుగంటుతుండడం ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నెలలో భూగర్భ జలాల సరాసరి నీటి మట్టం 15.21 మీటర్ల లోతులోకి పడిపోయాయి. ఇప్పటికే కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్‌ల్లో మోటార్ బోర్లు ఎత్తిపోతుండగా నీటి బావులు ఎండిపోతున్నాయి. దీంతో జిల్లాలో పట్టణ ప్రాంతంలోనే కాకుండా మారుమూల గ్రామాలు తండాల్లో తాగునీటి సమస్య ఎదురవుతోంది. రోజు రోజుకూ ఎండలు ముదరడంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోనూ నీరు తగ్గుముఖం పడుతోంది. అయితే వరి కోతలు ముగియడంతో భూగర్భ జలాలపై ప్రభావం కాస్త తగ్గుముఖం పట్టింది. పంట పొలాలకు నీటి వినియోగం లేకపోవడంతో కాస్త ఊరటనిస్తోంది. నెల వ్యవధిలో సరాసరిగా 0.19 మీటర్ల లోతులోకి మాత్రమే భూగర్భ జలాలు పడిపోయాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలో అత్యధికంగా భూగర్భ జలాలు లోపలికి వెళ్లాయి. ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

15.21 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు

జిల్లాలో నెల వ్యవధిలోనే 0.19 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. మార్చిలో 15.02 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా ఏప్రిల్‌లో 15.21 మీటర్ల లోతులోకి పడిపోయింది. ఈ లెక్కన నెల వ్యవధిలోనే 0.19 మీటర్ల అడుగుకు భూగర్భ జలాలు పడిపోయాయి. ప్రస్తుతం జిల్లా సరాసరి 15.21 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. కామారెడ్డి డివిజన్‌లో 13.92 మీటర్ల లోతులో, ఎల్లారెడ్డి డివిజన్‌లో 17.76 మీటర్ల లోతులో ఉన్నాయి. పిట్లం మండలంలోని గొడిమెగావ్‌లో ఎక్కువ లోతులోకి (37.18మీటర్లు) భూగర్భ జలాలు పడిపోయాయి. నిజాంసాగర్ మండలం నార్వా గ్రామంలో 1.36 మీటర్లలో తక్కువ లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. ఈ లెక్కన జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్‌లో అధిక మొత్తంలో భూగర్భ జలాలు పడిపోయినట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఈ ప్రాంతాల్లో 20 మీటర్లకుపైగానే లోతులోకి జలాలు

ఏప్రిల్, మే నెలలోనే ఎండలు పెరుగుతుండడంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోనూ నీటి నిల్వలు తగ్గిపోతున్నాయి. దీంతో పాటు భూగర్భజలాలు అమాంతంగా పడిపోతున్నాయి.

- జిల్లాలో రోజు రోజుకూ అడుగంటుతున్న భూగర్భ జలమట్టం
- జిల్లా సరాసరి 15.21 మీటర్ల లోతులో జలం
- నెల వ్యవధిలోనే 0.19 మీటర్లకు పడిపోయిన నీరు
- భూగర్భ జలాలు పడిపోవడానికి పెరుగుతున్న ఎండలే కారణం
- ఎత్తిపోతున్న మోటార్ బోర్లు.. ఎండిపోతున్న నీటి బావులు
- జలాలను పొదుపుగా వాడుకుంటేనే మేలు

జిల్లా భూగర్భ జలాల సరాసరి నీటిమట్టం 15.21 మీటర్లలో ఉన్నాయి. అయితే పలు గ్రామాల్లో 20 మీటర్లకుపైగానే లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. బీబీపేట, దోమకొండ, పిట్లం, తాడ్వాయి, గాంధారి, రాజంపేట మండలాల్లో 20 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు ఉన్నాయి. 15 నుంచి 20 మీటర్ల లోతు వరకు పడిపోయిన మండలాలు భిక్కనూరు, కామారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, పెద్దకొడప్‌గల్, ఎల్లారెడ్డిలు ఉన్నాయి. 10 నుంచి 15 మీటర్ల లోతులోకి ఆరు మండలాలైన మాచారెడ్డి, రామారెడ్డి, సదాశివనగర్, డోంగ్లీ, పల్వంచ, బిచ్కుంద మండలాలు ఉన్నాయి. 10 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్న మండలాలు బాన్సువాడ, బీర్కూర్, జుక్కల్, మద్నూర్, నస్రూల్లాబాద్, నిజాంసాగర్ మండలాలు ఉన్నాయి.

ఎత్తిపోతున్న బోర్లు.. ఎండిపోతున్న నీటి బావులు, చెరువులు

జిల్లాలో పగటిపూట ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగాయి. గత 20 రోజుల నుంచి జిల్లాలో 43 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు ముదురుతుండడంతో భూగర్భ జలాలు సైతం అమాంతంగా పడిపోతున్నాయి. ముఖ్యంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలో భూగర్భ జలాలు తీవ్ర స్థాయిలో అడుగంటుతున్నాయి. కామారెడ్డి పట్టణంతో పాటు గాంధారి, దోమకొండ, భిక్కనూర్, తాడ్వాయి, లింగంపేట్ మండలాల్లో భూగర్భ జలాలు 14 మీటర్లలోతులోకి పడిపోయాయి. ఎల్లారెడ్డి డివిజన్‌లో ఇదే పరిస్థితి నెలకొంటుంది. భూగర్భ జలాలు పడిపోతుండడంతో మోటార్ బోర్లు ఎత్తిపోతున్నాయి. రెండు ఇంచులు పోసే మోటార్ బోరు ప్రస్తుతం ఆఫ్ ఇంచ్‌లో పోస్తున్నాయి. మరికొన్ని చోట్ల నీటి బావులు, చెరువులు, కుంటలు అడుగంటుతున్నాయి. పంట పొలాల్లో మోటార్ బోర్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

కామారెడ్డిలో తాగునీటి కష్టాలు

జిల్లాలో భూగర్భ జలాలు డేంజర్ జోన్‌లోకి పడిపోవడంతో పలు ప్రాంతాల్లో మోటార్ బోర్లు ఎత్తిపోతుండగా మరికొన్ని చోట్ల చెరువులు, కుంటలు వట్టిపోతున్నాయి. దీంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రధానంగా జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలో స్థానిక ప్రజలకు నీటి కష్టాలకు అంతా ఇంతా కావు. పట్టణ నడిబొడ్డు నుంచి మొదలుకొని శివారు ప్రాంతాల్లోనూ తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. ప్రతిరోజూ ప్రతీకాలనీకి మున్సిపల్ తరఫున వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. గోదావరి నీరు రెండు రోజులకోసారి వస్తుండడంతో వేసవి కాలం నేపథ్యంలో నీటి వినియోగం ఎక్కువగా అవుతోంది. దీంతో గోదావరి జలాలు సరిపోవడం లేదు. అంతేకాకుండా పట్టణంలో మోటార్ బోర్లు ఎత్తిపోవడంతో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పట్టణ ప్రాంతంలోనే పరిస్థితి ఇలా ఉంటే గాంధారి, సదాశివనగర్, నిజాంసాగర్, రాజంపేట, తాడ్వాయి, రామారెడ్డి లాంటి మండలాల్లోని తండాల్లో, మారుమూల గ్రామాల్లో గుప్పెడు నీళ్లు దొరకడం కష్టమవుతోంది.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

• సతీష్, భూగర్భ జలాల అధికారి, కామారెడ్డి

జిల్లాలో భూగర్భ జలాలు నెల వ్యవధిలో చాలానే అడుగంటాయి. గత జనవరి నుంచి ఏప్రిల్ వరకు 0.19 మీటర్ల లోతులోకి పడిపోయాయి. అయితే మార్చి నెలతో పోలిస్తే ఏప్రిల్‌లో భూగర్భ జలాలు పడిపోవడంలో చాలా తగ్గింది. వరి కోతలు ముగియడంతో పంట పొలాలకు నీటి లభ్యత వినియోగించుకోవడమే కారణం. అయినప్పటికీ జిల్లాలో భూగర్భ జలాల సరాసరి నీటి మట్టం 15 అడుగుల లోపు ఉండడంతో నీటిని మరింత పొదుపుగా వాడుకుంటే మంచిది. వర్షాలు పడేదాక నీటిని వృథా చేయకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

రైతుల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కృషి



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు

కామారెడ్డి టౌన్, మే 11(ఆంధ్రజ్యోతి): రైతుల కష్టాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి పైలాన్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర భగీరథుడిలా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో 2008లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తీసుకువచ్చాడని తెలిపారు. పనులు ప్రారంభమై వేగవంతంగా కొనసాగుతున్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందని తెలిపారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ పంటలు పండించే రైతులకు నీరు అందించడంతో పాటు భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అడగగానే సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేనీ సందీప్, నాయకులు అశోక్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజీ-22 భూ సేకరణకు రూ.23.15 కోట్ల మంజూరు

• ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



కామారెడ్డి, మే 11(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్-7లో భాగమైన ప్యాకేజీ-22కి సంబంధించి గత 17 ఏళ్లుగా నిలిచిన పనులు, భూ సేకరణ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూ.23.15 కోట్లు కలెక్టర్ పీడీ ఖాతాలో జమ చేసిందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిధులతో మొత్తం 403 మంది భూ యజమానులకు పరిహారం అందించనున్నట్లు తెలిపారు. గతంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిచిపోవడానికి భూ సేకరణ, పరిహారం జాప్యం ప్రధాన కారణాలుగా ఉండగా ఇప్పుడే వాటిని పరిష్కరించడంతో పనులు తిరిగి ప్రారంభమవుతున్నాయన్నారు. ఈ ప్యాకేజీ ద్వారా కొండమ్ చెరువు (నిజామాబాద్) నుంచి 11.5 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి 1,56,000 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఈ ప్రాజెక్ట్ లిఫ్ట్ కాలువలు, టన్నెల్స్, పంప్‌హౌస్‌లు, డెలివరీ సిస్టమ్స్, ప్రధాన కాలువలు వంటి కీలక నిర్మాణాలతో భారీగా సాగునీటి విస్తరణకు దోహదపడుతుందని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల పోరాటానికి ప్రతిఫలంగా వచ్చిన విజయమన్నారు. తాను పలుమార్లు ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ అధికారులతో కలిసి సమావేశం, సమీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులకు సాగునీటి సరఫరా కల్పించడం నా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. రైతుల పట్ల మా ప్రభుత్వం ఎప్పుడూ చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ భూముల పరిహారం పంపిణీని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు, ఎగ్జిక్యూషన్ ఏజెన్సీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

కొనసాగుతున్న లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

మాచారెడ్డి, మే 11(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సేవాకాలం ప్రభోదకి, చతుస్థానార్చన అగ్నిస్థాపన, మూలమంత్రం హవనములు, మూలమూర్తికి అష్టోత్తర శతఘటభిషేకం, పంచామృతాభిషేకాలు, పూర్ణాహుతి, బలిహరణ, డోలోత్సవం, నరసింహ అవతార ప్రవచనం, పల్లకిసేవ, తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామని ఆలయ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్‌రావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



స్వామివారికి అభిషేకాలు చేస్తున్న దృశ్యం

సత్ఫలితాలిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలు

- వీడీసీ, పూర్వ విద్యార్థుల సహకారంతో ముందుకు సాగుతున్న పాఠశాల
- ఏడుగురు విద్యార్థుల నుంచి 55 విద్యార్థుల వరకు పదవ తరగతిలో చేరిన విద్యార్థులు
- 581 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నిలిచిన పాఠశాల



7

వేగంగా భూ భారతి దరఖాస్తుల సర్వే

- శెట్పల్లి సంగారెడ్డిలో అత్యధికంగా 910 దరఖాస్తులు
- దరఖాస్తుల పరిశీలనకు 9 బృందాల ఏర్పాటు
- ఇప్పటి వరకు 1,443 దరఖాస్తుల పరిశీలన
- ప్రతి రోజూ స్వయంగా కలెక్టర్ క్షేత్ర పర్యటన
- భూ భారతితో నెల రోజులుగా నిలిచిన భూముల రిజిస్ట్రేషన్లు



7

భూ సమస్యలు.. పరిష్కారమయ్యేనా?

- జిల్లాలో భూ సర్వేలు దాదాపు 80 శాతం పెండింగ్‌లోనే..
- ప్రైవేట్ సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు
- మ్యాథ్స్‌తో ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చేసిన వారికి అవకాశం
- భూ భారతి అమలులో భాగంగా ప్రత్యేక శిక్షణ

కామారెడ్డి టౌన్, మే 11(ఆంధ్రజ్యోతి): భూముల ధరలు రాష్ట్రంలో రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. అదేక్రమంలో భూ వివాదాలు ఎక్కువయ్యాయి. వివాదాల పరిష్కారానికి భూసర్వేల ఆధారం కాగా, సర్వేలు చేసేందుకు సరిపడి అధికారులు, సిబ్బంది ఏళ్ల నుంచి కరువయ్యారు. సర్వేల కోసం చేసుకున్న దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయి. ఇప్పటికే భూ భారతిని తీసుకురావడంతో పాటు ప్రైవేట్ సర్వేయర్లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు ఉన్న వారిలో అర్హత కలిగిన ప్రైవేట్ సర్వేయర్లతో పాటు కొత్తవారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వారికి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి అమలులో వారి సేవలను వినియోగించుకుని భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

దాదాపు 80 శాతం పెండింగ్‌లోనే..

జిల్లాలో అన్ని మండలాలకు సంబంధించి భూ సర్వేల కోసం వచ్చిన దరఖాస్తులు దాదాపు 80 శాతం వరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. సర్వేయర్లకు కేవలం భూముల కొలతలేకాదు జాతీయ రహదారుల విస్తరణ సమయంలో భూసేకరణకు సంబంధించిన సర్వేలు, ఏదైన భవనాలకు స్థలాల కేటాయింపు తదితర పనులు కేటాయిస్తారు. ఒకవైపు సర్వేయర్ల కొరతతో సతమతవుతుండగా, మరోవైపు అదనపు బాధ్యతలు, దరఖాస్తులు పెరుగుతుండడంతో సామాన్య రైతుల భూ సమస్యలు పరిష్కారం చేయలేక సర్వేయర్లు నానా ఇబ్బందులు పడేవారు. దీనికి తోడు సాంకేతిక పరికరాలు కూడా లేకపోవడంతో పాత పరికరాలతోనే కొలతలు చేస్తుండడంతో తీవ్ర జాప్యానికి కారణమయ్యేది. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సర్వేయర్ల కొరత తీరనుండడంతో పాటు రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

భూ భారతి అమలులో భాగంగా ప్రత్యేక శిక్షణ

భూ భారతి అమలులో భాగంగా రాష్ట్రంలో ఐదు వేల మందికి సర్వేయర్లుగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన వారు ఈనెల 17వ తేదీలోగా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే కలెక్టర్ సూచించారు. 60శాతం మార్కులతో గణితం సబ్జెక్టుగా కలిగిన ఇంటర్ పూర్తయినవారు, ఐటీఐ (డ్రాఫ్ట్‌మెన్ సివిల్), డిప్లొమా, బీటెక్ సివిల్, తత్సమాన అర్హతలు కలిగిన పాత సర్వేయర్లతో పాటు, కొత్త అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అలా దరఖాస్తు చేసుకున్న వారికి మే 26 నుంచి జూలై 26వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నారు. రెవెన్యూ పరిపాలనకు తోడుగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖ ద్వారా ఈ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వబోతున్నారు.

మూడు దశల్లో శిక్షణ

సర్వేయర్లకు మూడు దశల్లో శిక్షణ ఇస్తారు. థియరి, టిప్పన్ ప్లాటింగ్, క్షేత్రస్థాయి విషయాల్లో శిక్షణ ఉంటుంది. ఈ తర్వాత 40 రోజుల పాటు మండల సర్వేయర్ కింద ప్రత్యేక శిక్షణ ఇస్తారు. తర్వాత జిల్లా స్థాయిలో వేర్వేరుగా పరీక్ష నిర్వహిస్తారు. అందులో పాసైన వారికి ఫైనల్ అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహిస్తారు. అది పాసైతే లైసెన్స్ కోసం వారు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన వారు సర్వే చేసేందుకు అర్హులు. వారు చేసే సర్వేకు అధికారిక గుర్తింపు ఉంటుంది. భూ భారతీ చట్టం అమలులోనూ సర్వే పనుల కోసం వారి సేవలను పరిగణనలోకి తీసుకోనున్నారు.



భూ సర్వే చేస్తున్న సర్వేయర్

అక్రమంగా తరలిస్తున్న 29క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనం

నవీపేట,మే11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కమలాపూర్ రోడ్డు మూల మలుపు వద్ద శనివారం సాయంత్రం అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్‌ఐ వినయ్ తెలిపారు. సుమారు 29క్వింటాళ్ల సన్నబియ్యంను సంచులలో నింపి నిజామాబాద్ నుంచి మహరాష్ట్రలోని ధర్మాబాద్‌కు అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తుండగా సంబంధిత వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్‌ఐ పేర్కొన్నారు. సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మహేష్ కుమార్ ఫిర్యాదు మేరకు నిజామాబాద్‌కు చెందిన వాహన డ్రైవర్ సోఫియన్, యాజమాని షేక్ ఖయ్యుంలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపనమహోత్సవానికి ముస్లింలకు ఆహ్వానం

ఆర్మూర్ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): నందిపేట్‌లో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ కమిటి సభ్యులు ఆదివారం ముస్లీం కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ హాజరై మత సామరస్యాన్ని చాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటి సభ్యులు సాగర్, రాజు, రమణారెడ్డి, నారాయణ, ముస్లీం కమిటి అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, ముస్లీం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన వినయ్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, మే11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జక్రాన్‌పల్లికి చెందిన జగడం నారాయణకు అత్యవసర నిమిత్తం బి నెగిటివ్ రక్తం అవసరం కాగా ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డి రక్తదానం చేశారు. ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడంలో ముందుండాలని వినయ్‌రెడ్డి కోరారు.

నేడు అంక్సాపూర్ దత్తాశ్రమంలో దత్తామహాయాగం

వేల్పూర్, మే11(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామం దత్తాశ్ర మంలోని పాదరసలింగ దేవాలయంలో సోమవారం 48వ వార్షికోత్సవం సందర్భంగా దత్తామహాయాగం నిర్వహించనున్నాట్లు ఆశ్రమ నిర్వాహకులు జగన్‌మహారాజ్ తెలిపారు.ఈ యాగానికి భక్తులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి దత్తగురు కృపకు పాత్రులు కావాలన్నారు.

పెగడాపల్లిలో బోనాల పండుగ

బోధన్‌రూరల్,మే11(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి ముదిరాజ్ కుల సంఘం తరపున బోనాల పండుగ నిర్వహించారు. డప్పువాయిద్యాలతో బోనాలతో అమ్మవారి ఆలయానికి మహిళలు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మణ్, మద్ది ఒడ్డెన్న, గంగాధర్, ముత్యాల సాయిలు, సుదర్శన్, గంగాధర్, దూపల్లి రవిలతో మహిళలు తదితరులుఉ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

డొంకేశ్వర్, మే11 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని సిర్పూర్,డొంకేశ్వర్‌గ్రామాలలోధా న్యం కొనుగోలు కేంద్రాల ను ఎమ్మెల్యేసుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.నల్లమట్టిని తరలిస్తున్న టిప్పర్లను ఆపిరైతులను తక్కువ ధరకే మట్టిని అమ్మాలని వాటి యజమానులకు సూచిం చారు. నల్లమట్టిని తరలి స్తున్న సమయంలో టిప్పర్‌పై భాగంనుంచి రోడ్డుపై పడకుండా పంటపొలాలకు తరలించాలన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి, నర్సయ్య, గోపి, ఆనందం, ప్రతీప్‌రెడ్డి, రాజన్న ఉన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు


కల్యాణాన్ని నిర్వహిస్తున్న మహరాజ్

బోధన్‌రూరల్,మే11(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని బస్వతారక్ నగర్‌లో గల శ్రీ కోట మైసమ్మ సహిత లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో వైశాఖ మాసం స్వాతి నక్షత్రం నందు లోక కల్యాణార్థం స్వామి వారి జన్మోత్సవం, కల్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్, రోహిత్ శర్మ మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారం గుట్ట పిట్ల కృష్ణ మహరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడవాలన్నారు. భక్తిమార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పసులోటి సంధ్యలక్ష్మి గోపికిషన్, లోకేష్ రుక్మిణి, కోనేటి కృష్ణ, జనార్ధన్, భీంరావు, కుమార్, రాజేశ్వర్, కిషోర్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనారసింహస్వామి కల్యానోత్సవం ఆదివారం వేదమంత్రోత్సరణలమధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యానోత్సవా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శివశర్మ వేదమంత్రాలమధ్య ఘనంగా జరిపించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామస్వామి, నూకల బుచ్చిమల్లయ్య గ్రామానికి చెందిన పలువురు దంపతులు, కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని జన్నేపల్లిలో ఆదివారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చామంతి రాజు, శివకుమార్, చారి, దామోదర్, శంకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

మోస్రా: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి, కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను 3వ తేదీ శనివారం నాడు ప్రారంభించగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ఆరాధన, పుణ్యవచనం, ఉత్సవ మూర్తులకు జలాదివాసం, ధాన్యాదివాసం, ఉత్సవ మూర్తులకు ఫలాదివాసం, శయ్యాదివాసం, హోమము తొమ్మిది రోజుల పాటు స్వామివారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లింగారెడ్డి, సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

• శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం బాధ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలో ఆదివారం శ్రీలక్ష్మీనిర్సింహస్వామి జయంతి ఉత్సవాలను భక్తులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని జక్రాన్‌పల్లి, మునిపల్లి, కొలిప్యాక్, తొర్లికొండ, బ్రహ్మణ్‌పల్లి, మనోహరాబాద్, కలిగోట్ గ్రామాలలో గల లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలలో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కుల తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుంది


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, మే11(ఆంధ్రజ్యోతి): వచ్చే సంస్థగత ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలలో సైతం బీజేపీ తమ సత్తా చాటుతుందని, అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంత మోడీ వైపు చూస్తున్నారని వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి బోధన్ మున్సిపల్ చైర్మన్ సీటును కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, సిర్ప సుదర్శన్, రావుబా గంగాధర్, ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

గాలివానలకు తడిసిన వరి ధాన్యం


మెండోరల భారీ గాలివర్షాలకు తడసిన ధాన్యం సంచులు

మెండోర, మే 11(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన వరిధాన్యం శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు తడిసిముద్దాయ్యాయి. మెండోర మండలంలోని కోడిచర్ల, సావెల్, వెల్కటూర్ గ్రామాలలో ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. వర్షాలకు ధాన్యం బస్తాలు తడవంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పదిరోజులుగా కల్లంలోనే ధాన్యం సంచులు ఉన్నాయని అధికారులు స్పందించి ధాన్యం బస్తాలను రైస్‌మిల్లులకు తరలించాలని రైతులు కోరారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

ఎడపల్లి,మే11(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామలంలోని జానకంపేట గ్రామ శివారులోగల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని అక్రమ లే అవుట్ ఏర్పాటు చేస్తున్నారని వెంటనే అక్రమ లే అవుట్‌ను నిలుపుదల చేసి అక్రమ లే అవుట్‌ను ఏర్పాటు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన అక్బర్ హుస్సేన్ ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ శివారులోని సర్వేనంబరు 484/4/ఏ సబ్ డివిజన్ పరిధిలో 1.03 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అట్టి ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని అందులో దర్జాగా లే అవుట్ చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఇట్టి సర్వే నంబరులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని గతంలో హై కోర్టు స్టేటస్ కో అదేశాలు జారీ చేసిందన్నారు. అట్టి హైకోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ అక్రమ లే అవుట్‌లు

• హై కోర్టు ఆదేశాలు భే ఖాతరు చేస్తూ నిర్మాణాలు

చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని ఇతరులు కబ్జా చేస్తూ అక్రమ నిర్మానాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గతంలో మండల తహసీల్దార్, బోధన్ సబ్ కలెక్టర్, డీపీఓ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో యధేచ్ఛగా నిర్మాణాలు చేపడుతన్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని, కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, లేని యెడల మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తాని అక్బర్ హుస్సేన్ తెలిపారు.

బాల్కొండలో సమ్మర్‌క్యాంపులో విద్యార్థులకు శిక్షణ

బాల్కొండ, మే 11(ఆంధ్రజ్యోతి): బాల్కొండ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపుల బాగంగా ఆదివారం విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్, యోగా, ధ్యానం, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు సుమారు 94 మంది విద్యార్థులు శిబిరానికి హాజరైనట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు అశోక్, రాజేందర్, శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తలమడ్లలో వాలీబాల్ కోచింగ్

రాజంపేట,మే 11(ఆంధ్రజ్యోతి):మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్‌కోచింగ్ నిర్వహించినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు బాలు తెలిపారు.తలమడ్ల,తాడ్వాయిఅండర్ 14,17క్రీడాకారులకు ఫ్రెండ్లీ మ్యాచెస్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి పీడీ సంగారెడ్డి, సీనియర్ క్రీడాకారులుస్వామి,సాయికుమార్, బాబాగౌడ్, సృజన్, శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.

వేల్పూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వేల్పూర్,మే 11(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండల కేంద్రంలో హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు (1999-2000) బ్యాచ్ కు చెందిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాంలో ఆరోజు విద్యా బోధించిన ఉపాధ్యాలకు పూల మాలతో సత్కరించి సన్మానించారు.విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

నందిపేట్‌లో..



నందిపేట్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, మే11 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని నందిప్రగతి హైస్కూల్ 1999-2000 విద్యా సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక సాయిఫంక్షన్ హాల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి తీపిగుర్తులను మననం చేసుకుంటు ఉల్లాసంగా గడిపారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్తిలో ..


పాల్గొన్న 2008-09 బ్యాచ్ విద్యార్థులు

ఏర్గట్ల,మే11(ఆంధ్రజ్యోతి):మండలంలోని తొర్తి గ్రామంలోఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2008-2009 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందులో భాగంగా తమతో పాటు చదువుకున్న విద్యార్థులను చాలా సంవత్సరాలుగా కలుసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, కిరణ్, అమర్‌దాస్, అంజద్, ఈశ్వర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

బోధన్‌రూరల్,మే11(ఆంధ్రజ్యోతి): ఎంఐఎం బోధన్ పట్టణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదిన రాకాసిపేటలో నిర్వహిస్తున్నట్లు నూతనంగా ఎన్నికైన ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాస్ అలీ అన్నారు. ఆదివారం పట్టణంలోని రేంజల్ బేస్ ప్రాంతంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రాకాసిపేటలోని ఫంక్షన్ హాల్‌లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, మలకపేట్ ఎమ్మెల్యే బలాల ఆదేశాల మేరకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఫయాజ్ హైమద్‌తో పాటు పలువురు ఎంఐఎం ప్రతినిధులు విచ్చేస్తున్నాన్నారు. కావున పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పట్టణంలోని జలాల్ బుకారి దర్గాలో చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి హైమద్ బిన్ మొసిన్, కోశాధికారి హబీబ్ ఖాన్, ఖదీర్, హైమద్, అబ్దుల్ అల్తాఫ్, సమీర్, హుస్సేన్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం

రాజంపేట,మే 11(ఆంధ్రజ్యోతి):రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామానికి చెందిన పుట్టకోకుల స్వామి గత కొన్నిరోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న 2005-06 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి మిత్రులు రూ.43వేల ఆర్థికసాయంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేశామని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఆర్మూర్‌రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి):మండలం చింరాజ్ పల్లి శివారులోని తోట గణేష్ వ్యవసాయ భూమిలో సుమారు 40 సంవత్సరాల మగ వ్యక్తి మృతదేహం లభించిందని ఎస్సై చిరంజీవి తెలిపారు. బహుశ ఎండ దెబ్బవల్ల చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తు న్నారు. మృతుడు బ్లూ కలర్ జీన్‌ప్యాంటు, కాఫీ కలర్ టీషర్ట్ ధరించి ఉ న్నాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలమన్నారు. మృతుడికి సంబందించిన వారు 8712659861, 8712659859 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కొడిచర్ల శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం ఎస్‌ఐ సునీల్ పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్‌ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రుద్రూరులో ఉచిత వైద్య శిబిరం

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం లలిత హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్స్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తరుణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది ప్రభాకర్, శీరిషా, అరవింద్, బాలకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కోటగిరిలో గురువును సన్మానిస్తున్న విద్యార్థులు

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ అరవింద విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం 1999-2000బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సిల్వర్ జూబ్లీని పురస్కరించుకుని ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాయిరాం, మహేష్, శివ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

• 25సంవత్సరాల తర్వాత తమ తోటి స్నేహితులతో అపూర్వ కలయిక


మాధవ విద్యానికేతన్ హైస్కూల్ 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

నవీపేట,మే11(ఆంధ్రజ్యోతి): నవీపేటలోని శ్రీ మాధవ విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన 1999-2000 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండలంలోని పొతంగల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 25సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తి, నివసిస్తున్న ప్రదేశం వంటి సమాచారాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. తమ కుటుంబ సభ్యులు, పిల్లలను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. తమ విద్యను నేర్పించి తాము ఉన్నత స్థానం పొందడానికి కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమతో పాటు చదువుకుని మధ్యలో అకాల మృతి చెందిన పలువురు తమ తోటి స్నేహితులకు నివాళులు అర్పించారు. మధ్యాహ్నం సమయంలో పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పూర్వ విద్యార్థులు గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మువ్వ నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆర్మూర్ -2) ఆలూర్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 1985-86 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 40 సంవత్సరాల అనంతరం కలుసుకున్న అప్పటి విద్యార్థులు ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపారు. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను శాలువ, మెమెంటోలతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేసుకొని పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, వినోద్, మల్లయ్య, బోజన్న, భూమేష్, నర్సయ్య, పోశెట్టి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

భీమ్‌గల్, మే 11(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్‌లోని సరస్వతి విద్యామందిరం ఉన్నత పాఠశాలలో చదివిన 2005-06 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఎల్‌జీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ వసంత్‌రెడ్డి మాట్లాడుతూ శిశుమందిర్‌లో నేర్చుకున్న క్రమశిక్షణను, సంప్రదాయాలను భవిష్యత్తులో కూడా పాటించాలని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాని తమవంతుగా సామాజంలో పేదవారిని ఆదుకోవాలని, దేశరక్షణకు, దేశఅభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కొడిచర్ల శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం ఎస్‌ఐ సునీల్ పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్‌ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కమ్మర్‌పల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


అపూర్వసమ్మేళనంలో పాల్గొన్న కమ్మర్‌పల్లి 2000-2001పూర్వ విద్యార్థులు

కమ్మర్‌పల్లి,మే11:(ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోనిఉన్నత పాఠశాలకు చెందిన 2000-2001 విద్యాసంవత్సర పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 24ఏళ్ల తరువాత ఒక చోట కలుసుకుని గెట్టుగెదరు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగులు స్థిరపడినపూర్వ విద్యార్థులు ఆదివారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. 24 ఏళ్లకు కలుసుకున్నవీరు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ యోగక్షేమాలు, ప్రస్తుత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను పూల మాలలు, శాలువలు, జ్ఞాపికలతో సన్మానించుకుని వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అంతకు ముందు తాము చదివిన పాఠశాలలో తరగతగదిలో కూర్చొని గతస్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం కల్యాణ మంటపంలో ఆడిపాడుతూ.. గంతులువేశారు. రోజంతా ఆనందడోలికల్లో మునిగి తేలారు. అందరుకలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ప్రవీన్, రాజీవ్‌గాంధీ,తదితరులు పాల్గొన్నారు. అంతుకు ముందు తమకు విద్యానేర్పిన గురువులను, సాటివిద్యార్థులను, దేశంకోసం ప్రాణత్యాగాలు జేసిన వీరజవాన్లను గుర్తు చేసుకుంటూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

• 1995-95 బ్యాచ్‌విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్ పదోతరగత విద్యార్థులు అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆదివారం కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలకు 30 ఏళ్లతరువాత ఒక చోట కలుసుకుని పరస్పరం యెగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు రుక్మయ్య, గుండోజి దేవేందర్,రాజేశ్వర్‌లను శాలువలు కప్పి సన్మానించుకున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తిభోజనాలు చేశారు.ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆక్స్‌ఫడ్ శ్రీనివాస్, చింత ప్రవీన్ , బద్దంరాజశేఖర్(బద్రీ), దశాగౌడ్, ధర్మయ్య, రమేష్, రవిందర్, అనీల్, సుజాత, ఈర్నాల రాజేందర్, నీత, అన్నపూర్ణ, కవిత తదితర పూర్వ విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.


అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్నకమ్మర్‌పల్లి 1995-96 బ్యాచ్ విద్యార్థులు



పెంటాఖుర్దు గ్రామంలో వృథాగా మారిన పశువుల నీటి తొట్టి దృశ్యం



అమ్దాపూర్‌లో..

పశువుల దాహార్తి తీరేదెలా..!?

● గ్రామాల్లో వృథాగా మారిన నీటి తొట్టీలు

బోధన్‌రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): అసలే ఎండకాలం పశువుల దాహార్తి కోసం నిర్మించిన నీటి తొట్టీలు వృథాగా ఉన్నాయి. బోధన్ మండలంలోని పెంటాఖుర్దు, అమ్దాపూర్, బెల్లాల్ తదితర గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో పశువుల దాహార్తిని తీర్చడం కోసం లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పశువుల తొట్టెలు వృథాగా మారడంతో పశువుల దాహార్తి తీరేదేలాని గ్రామాల్లో రైతులు ప్రశ్నిస్తున్నారు. పలు గ్రామాల్లో పశువుల నీటి తొట్టీల చుట్టు ముళ్లపొదలు ఏర్పడడంతో పశువులకు సైతం తాగునీరు అందడం లేదు. లక్షలతో నిర్మించిన నీటి తొట్టెలు నిర్లక్ష్యంగా మారాయని పశువుల పెంపకం దారులు వాపోతున్నారు. నీటి తొట్టెల చుట్టూ ముళ్లపొదలు ఏర్పడడంతో నీటి తొట్టీకె దారేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిధులు వెచ్చించిన అభివృద్ధి పనులు చేపట్టిన అవి ఎందుకు పనికి రాకుండా వృథాగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనం బోధన్ మండలంలోని పెంటఖుర్దు గ్రామంలో వృథాగా మారిన పశువుల నీటి తొట్టె. గ్రామంలో సుమారు 3 పశువుల తొట్టీలను, అలాగే మండలంలో గ్రామానికొకటి రెండు చోప్పున పశువుల దాహార్తిని తీర్చడం కోసం వీటిని నిర్మించారు. ఒకవైపు ఎండలు రోజురోజుకు మండుతుంటే గ్రామాల్లోని పశువులకు తాగునీటి వసతిని కల్పించే ఈ నీటి తొట్టీలు కొన్ని శిథిలావస్థకు చేరగా మరికొన్ని నీరులేక వృథాగా మారాయి. పశువుల నీటి తొట్టె చుట్టు ముళ్ల పొదలు ఏర్పడ్డాయి. పశువుల ఒక్కో నీటి తొట్టి నిర్మాణానికి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 20 వేల రూపాయలకు పైగా కేటాయించారు. వంద వరకు నిర్మాణాలు పూర్తి చేసుకోగా వాటికి లక్షలలో ఖర్చుచేశారు. అయిన వాటిలో కొన్ని ఇప్పటికే ఎందుకు పనికి రాకుండా పోయాయి. మరికొన్నింటిలో ఇప్పటికి నీటిని నింపి న దాఖలాలు లేవు. కాని నిత్యం ఈ నీటి తొట్టీలలో ఉదయం, సాయం కాలం నీటిని నింపి పశువులకు తాగేందుకు అందుబాటులో ఉంచాలి. మం డలంలోని కొన్ని గ్రామాలలో అలాంటి ప్రక్రియకు పంచాయతీలు మంగళం పాడారు. ఇప్పటికైనా మండలంలోని అన్ని గ్రామాలలో నిర్మించిన నీటి తొట్టీలను వేసవికాలం దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టి నీటిని నింపాలని మండలం లోని పలు గ్రామాల పశువుల పెంపకందారులు కోరు తున్నారు.

ఊళ్లో పశువుల తొట్టీలు వృథాగా ఉన్నాయి

● రాములు, పెంటాఖుర్దు



గ్రామంలో నిర్మించిన పశువుల దాహార్తిని తీర్చే నీటి తొట్టెలు వృథాగా ఉన్నాయి. ఉదయం సాయంత్రం వీటిలో నీళ్లు నింపడం లేదు. ఎండ కాలం నీళ్ల కోసం పశువులు అల్లాడుతుంటే చూడ లేకపోతున్నాం. నీటి తొట్టెలలో ఉదయం సాయంత్రం నీళ్లు నింపి పశువుల దాహం తీర్చాలి.



కల్వరాల్ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న దృశ్యం



కల్వరాల్‌లో ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సత్ఫలితాలిస్తున్న వేసవి శిబిరాలు

● ప్రతిభ చాటుతున్న కల్వరాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ● వీడీసీ, పూర్వ విద్యార్థుల సహకారంతో ముందుకు సాగుతున్న పాఠశాల

● ఏడుగురు విద్యార్థుల నుంచి 55 మంది విద్యార్థుల వరకు పదో తరగతిలో చేరిక ● అందరి సహకారంతో 581మార్కులు సాధించి జిల్లాస్థాయిలో నిలిచిన పాఠశాల

సదాశివనగర్, మే 11(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధి సహకారం, పూర్వ విద్యార్థుల సహకారం, పాఠశాల ప్రధానోపాధ్యాయుల విశేష కృషితో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కల్వరాల్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం పట్ల గ్రామస్థుల ఆనందానికి హద్దులు లేకుండా పోతుంది. ఏడుగురు విద్యార్థులు ఉన్న పాఠశాలలో పాఠశాలనే మూసి వేయాలన్న ఆలోచన ఉన్న సమయంలో విష్ణువర్ధన్‌రెడ్డి ప్రధానోపాధ్యా యులుగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థులతో అనేక సార్లు సమావేశాలు ఏర్పాటు చేసి 55మంది విద్యార్థులను పదో తరగతిలో చేర్పించి ఉన్నత ఫలితాలను సాధించడం నిజంగా అభినందనీయం.

విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ తరగతులు

కల్వరాల్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 15వ తేది నుంచి ప్రారంభమైన వేసవికాల శిక్షణ శిబిరంలో పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటుగా మిగతా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు జీవితంలో ఉప యోగ పడే కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు. కంప్యూటర్‌పై పూర్తి అవగాహన ఏర్పడే విధంగా ఎంఎస్ ఆఫీస్, మాథ్స్ కమ్యూనికేట్, ఇంగ్లీష్ గ్రామర్, దేశభక్తి వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి సెలవుల్లో ప్రారంభం నుంచి ప్రతీ రోజు ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు సుమారు 100 మంది విద్యార్థులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. పూర్వ విద్యార్థులు గ్రామాభివృద్ధి కమిటీ గ్రామస్థులు అందిస్తున్న సహకారం మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి అంటున్నారు. మార్చి 7వ తేదిన నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో చాలా వరకు ఆధునీకరణ చేయించడం జరిగిందన్నారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు సమకూర్చుకోవడం జరిగిందనిపూర్వవిద్యార్థుల సహకారంతో మూడు కంప్యూటర్లను తాను రెండు కంప్యూటర్లను పాఠశాలలో అందుబాటులోకి తేవడంతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. వీడీసీ సహకారంతో పాఠశాలలో ఇన్వెర్టర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్‌కు అంతరాయం కలగకుండా శిక్షణ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

శిక్షణ చాలా ఉపయోగకరం

● రచన, విద్యార్థినీ, కల్వరాల్



వేసవీ సెలవుల్లో మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణలో చాలా అంశాలు నేర్చుకుంటున్నాము. ఎంఎస్ ఆఫీస్, మ్యాస్ ఏఐ వంటి అంశాలు, ఇండోర్ గేమ్స్ కూడా నేర్చు కోవడం జరుగు తుంది. ఈ శిక్షణ మాకు చాలా సంతోషం కలిగిస్తుంది.

మంచి ఫలితాలను అందిస్తున్న శిబిరం

● కుంట రాజిరెడ్డి, వీడీసీ చైర్మన్



వేసవి కాల శిక్షణ శిబిరంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తు న్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఈ శిబిరం చాలా ఉపయోగకరం. రెండు నెలల క్రితం ప్రజల సహకారంతో ప్రారంభమైన వేసవీకాల శిక్షణ శిబిరం గ్రామంలోని విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగా శ్రద్ధ వహించడంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు.

పాఠశాలలో అనేక మార్పులు జరిగాయి

● సలీమా, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు

పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్ధన్ రెడ్డి వచ్చిన తర్వాత తమ పాఠశాలలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు, వీడీసీ సహకారంతో ఏర్పాటు చేసుకున్నాం. ఏడుగురు విద్యార్థుల నుంచి 55 విద్యార్థులకు పెంచడం జరిగింది. 581 మార్కుల సాధించి జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మొదటి స్థానంలో నిలపడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం 100 మందికి పైగా విద్యార్థులను చేర్చుకోవాలన్నదే లక్ష్యంగా మంచి నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతుంది.

వేగంగా భూ భారతి దరఖాస్తుల సర్వే

● శెట్పల్లి సంగారెడ్డిలో అత్యధికంగా 910 దరఖాస్తులు ● పరిశీలనకు 9 బృందాల ఏర్పాటు

● భూ భారతితో నెల రోజులుగా నిలిచిన భూముల రిజిస్ట్రేషన్లు

లింగంపేట, మే 11 ఆంధ్రజ్యోతి) : భూ భారతి పైలెట్ మండలమైన లింగంపేటలో దరఖాస్తుల సర్వే వేగంగా సాగుతుంది. గత నెల 17 నుంచి 30వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 4225 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా అసైన్డ్, కొత్త పట్టా పాసుపుస్తకాల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. శెట్పల్లిలో నిర్వహించిన సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. మండలంలో అత్యధికంగా శెట్పల్లిసంగారెడ్డి రెవెన్యూ గ్రామంలో 910 దరఖాస్తులు వచ్చాయి.

అసైన్డ్, పీపీబీ సమస్యలే ఎక్కువ

లింగంపేట మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎక్కువగా అసైన్ భూములకు, పీపీబీ భూముల సమస్యలే ఎక్కువగా వచ్చాయి. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు, ఇనామ్ భూములు, దేవాలయ భూములు కొనడానికి వీలు లేదు చాలా చోట్ల ఇతరుల చేతుల్లోకి మారాయి. విచారణకు 9బృందాలను ఏర్పాటు చేశా రు. ఒక్కో బృందంలో తహసీల్దార్, డీటీ, సీనియర్ అసిస్టెంట్, సర్వేయర్ల ను నియమించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఒక్కో బృందానికి 400 దరఖాస్తులను కేటాయించి ఆ బృందం పరిశీలించి విచారణ చేస్తున్నారు. భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అనువుగా ఉన్న దరఖాస్తులకు అనుమతులు ఇవ్వనున్నారు.

1443 దరఖాస్తుల పరిశీలన పూర్తి

మండలంలో 9 బృందాలు దరఖాస్తులను క్షేత్ర పర్యటన చేసి గ్రామంలో విచారణ చేపట్టి 1443 దరఖాస్తులను పరిశీలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రతీ రోజు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మండలంలోని ఏదో ఒక గ్రామంలో క్షేత్ర పర్యటన చేసి సర్వేను పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజులకు ఒకసారి మండల పరిషత్తు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతోను, అటవి అధికారులతోను, సర్వే అధికారులతోను సమీక్ష సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి డెస్క్ వర్క్ కేంద్రాలను ఏర్పాటు చేసి వివరాలను రికార్డు చేస్తున్నారు. రాష్ట్రంలోని నాలుగు పైలెట్ మండలాల్లో ఈ నెల ఆఖరులోపు సర్వే పనులు



క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ (ఫైల్)

పూర్తి చేసి జూన్ 2వరకు పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. అందుకు జిల్లా కలెక్టర్ నుంచి సబ్ కలెక్టర్, అదనపు కలెక్టర్లు సైతం క్షత్రే స్థాయిలో ప్రతీ రోజుల పర్యవేక్షణ చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఎలాంటి సమస్యలు లేని రైతులకు పట్టాలు అందించేందుకు కృషి చేస్తున్నారు.

భూ భారతితో నిలిచిన భూముల రిజిస్ట్రేషన్లు

మండలంలో గత నెల 15నుంచి భూముల రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టిన తొలిరోజు నుంచి ఇప్పటి వరకు ఒక్క రిజిస్ట్రేషన్ కాలేదు. దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ప్రాజెక్టును పైలెట్ మండలంగా లింగంపేట మండలాన్ని ఎంపిక చేయడంతో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులలో పాల్గొంటుండగా భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం లేదని రెవెన్యూ అధికారులు చెబుతుండడంతో రైతులు త్రీవ మనోవేదనకు గురవుతున్నారు. డబ్బులు అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకునేందుకు బయానాలు తీసుకుని ఇప్పటికే నెల రోజులు దాటిందని మరో నెల రోజుల వరకు రిస్ట్రేషన్‌లు ఉండవని తెలియడంతో భూములు కొనుగోలు చేసిన రైతులు తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని వారంటు న్నారు. అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్‌ల పక్రియను ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

రోడ్డు వేశారు.. మొరం మరిచారు!



రోడ్డు పక్కన మొరం వేసిన దృశ్యం

దోమకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మించారు.. కానీ పక్కన మొరం వేయడం మరిచి పోయారు. దోమకొండ నుంచి మొదలుకొని గొట్టుముక్కుల, లక్ష్మీదేవునిపల్లి మీదుగా బిక్కనూర్ దగ్గర వరకు రోడ్డును వేశారు. కానీ కొంత మేర రోడ్డు పక్కన మొరం వేయకపోవడంతో ద్వీచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు. ఎదురుగా లారీ, బస్సు, ఇతర వాహనాలు వచ్చిన సమయంలో టూవీలర్‌లు రోడ్డు దిగి మళ్లీ ఎక్కే సమయంలో స్కిడ్ అయి రోడ్డుపై పడిపోతున్నారు. రోడ్డు వేసిన రెండు నెలల కాలంలోనే పది వరకు టూవీలర్‌లపై నుంచి వ్యక్తులు కిందపడి గాయాల పాలయ్యారు. దోమకొండ, గొట్టిముక్కుల, భిక్కనూర్, సంగమేశ్వర్‌తో పాటు ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తుల బైక్‌లు స్కిడ్ అయి కింద పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. మూల మలుపుల వద్ద వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయంతో వాహనాలు నడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మొరం వేయనిచోట మొరం వేయించాలని వాహనదారులు కొరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దృష్టికి గొట్టుముక్కుల గ్రామస్థులు తీసుకెళ్లగా వారం రోజుల క్రితం ఎంపీడీవో సంబంధిత శాఖ అధికారులకు మొరం వేయాలని తెలిపిన అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.



హాస్పిటల్...

పశువులకు టీకాలతో గాలికుంటు వ్యాధి దూరం

● ముందస్తు జాగ్రత్తలతో నివారణ సాధ్యం: కమ్మర్‌పల్లి మండల పశువైద్యశాఖ అధికారి డాక్టర్ రాజశేఖర్ రావు

కమ్మర్‌పల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం పాడి రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కమ్మర్‌పల్లి మండల పశు వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎ. రాజశేఖర్‌రావు సూచించారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటే గాలి కుంటు వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చున్నారు. దేశవాలి పశువుల్లో కన్నంకరి జాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. దేశవాలి పశువుల్లో ప్రాణనష్టం ఉండదన్నారు. మార్చి, ఏప్రిల్, ఆగస్టు మాసాల్లో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. ప్రస్తుతం టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈవ్యాధి పికోర్న విరిడి కుటుంబానికి చెందిన స్ట్రోస్ వైరస్ వల్ల వస్తుందన్నారు. ఈ వ్యాధి వల్ల ఆవులు, గేదెల పాల ద్వారా దూడకు వ్యాప్తిస్తుందన్నారు.

వ్యాధి లక్షణాలు - నివారణ

పశువులకు సంక్రమించే గాలికుంటువ్యాధి లక్షణాలు ఏడీసీ ఆసియా 1,22,10 అనే వైరస్ వల్ల వ్యాపిస్తుంది. ఇది ఒక అంటు వ్యాధిలాంటిదే ఈ వ్యాధి వల్ల పశుమరణాలు తక్కువగానే ఉంటాయికాని పశువుల్లో ఉత్పాదక శక్తి, సామర్థ్యం కుంటుపడిపోతుంది. గాలికుంటు వ్యాధి యుక్త వయస్సులో ఉన్న పశువులకు సంక్రమిస్తుంది. పశువుల్లో రోగ నిరోధక శక్తి తగ్గి బలహీనపడతాయి. వీటిలో దేశావాళి పశువుల కన్నా సంకర జాతి పశువుల్లో అధికంగా కనిపిస్తుంది. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల శరీర ఉష్ణోగ్రత 104 నుంచి 106 డిగ్రీ ల సెల్సీయాస్‌గా ఉంటుంది. నోటి ఇఫీథిలియం, పళ్లు, చిగుళ్లు, నాలుకు లోపలిభాగంలో బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లోనే చితికి పోవడంతో నొప్పి ఏర్పడి మేత తినవు, నోటి నుంచొ సొంగ కారు కారుతుంది. పశువు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి తదుపరి పగిలి రక్తం కారుతుంది. దీంతో కాలు మోపని పశువు కుంటుతూ నడుస్తుంది. పశువు పొదుగుపై బొబ్బలు ఏర్పడి, పొదుగుపై వాపు ఏర్పడుతుంది. వ్యాధి సోకిన పశువు దూడలకు పాటు పడితే దూడలు మరణిస్తాయి. ఎడ్లు పొలం పనులు చేయలేక నీరసించి పోతాయి, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. చూలి పశువుల్లో గర్భస్రవాలు అవుతాయి, రక్తహీనత కలిగి శ్వాస అతి కష్టంగా తీసుకుంటాయి, ఎండ వేడిని తట్టుకోలేక నీరసించి పోతాయి.



పశువు కాలిగిట్టల అడుగు భాగంలో ఏర్పడిన పుండ్లు



వ్యాధితో పశువు నాలికపై ఏర్పడిన బొబ్బలు



పశువు నోటి చిగుల్ల వాపు

వ్యాధి సోకిన పశువులకు చికిత్స విధానం..

గాలికుంటు వ్యాధి సోకిన పశువును మొదట మంద నుంచి వేరు చేసి ప్రాథమిక చికిత్సనందించాలి. గిట్టలమధ్య పుండ్లకు పొటాషియం పర్మాంగనేట్ కలిపిన నీటితో గిట్టల మధ్య శుభ్రంగా కడగాలి, నోటి పుండ్లకు జింక్ ఆక్సయిడ్, లోదాక్సిన్, హిమాక్స్ వంటి ఆయింట్‌మెంట్‌లు పూయాలి. పుండపై ఈగలు వాలకుండా వేపనూనె, నిమ్లీట్ మందులు వాడాలి. ఆంటిబయోటిక్ మందులు నాలుగు నుంచి ఐదు సార్లు వినియోగించాలి. నోటిలోని చిగుళ్ల పుండ్ల పొరల అభివృద్ధికి విటామిన్ సీ కలిగిఉండే ఫైడర్ ఆఫ్డోకేర్ వంటివి వాడాలి వ్యాధి సోకిన పశువులు ఆరోగ్యవంతమైన పశువుల దరి చేరి ముక్కు నుంచి వదిలన శ్వాస ద్వారా వైరస్ వ్యాప్తి చెంది వ్యాధి సోకుతుంది. వ్యాధి సోకిన పశువుల నుంచి విడదలయ్యే అంతశ్రవాలలో వైరస్ కలిగి ఉండి వ్యాధికి గురవుతాయి. వ్యాదిలక్షణాలు కనబడే నాలుగు రోజుల ముందు వరకు పాలలోను వైరస్ ఉంటుంది.

గాలికుంటు వ్యాధి నివారణ..

వ్యాధి సోకిన పశువులకు వ్యాధి నిరోదక టీకాలు మొదట మూడునెలల వయస్సులో వేయించాలి. తదుపరి ప్రతీ సంవత్సరం సీజన్‌లో తప్పనిసరి వేయించాలి.ముఖ్యంగా ఆంబోతులు, దున్నల వీర్యం ద్వాదా ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వ్యాధి సోకిన వాటితో కలవకుండా సూమారు 3 నెలల పాటు సంపర్గానికి దూరంగా ఉండేల చర్యలు తీసుకోవాలి వ్యాధి సోకిన పశువులతో పాటు దూడలకు సైతం శ్రేయస్కారం కాదు, మనుషులు కూడా పాలను బాగా మరగకాచి వినియోగించాలి. వ్యాధి సోకిన పశువులకు సత్వరం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. ఈ సమయాల్లో గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపచే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

● మాజీ ఎంపీ బీబీ పాటిల్



ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

తాడ్వాయి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కన్కల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. శివాజీ స్వరాజ్య స్థాపన,సనాతన ధర్మాన్ని రక్షించిన చత్రక్రవర్తి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో డా.రామిరెడ్డి, తానాజీరావు, మనోహర్‌రావు, హరిస్మరన్‌రెడ్డి , జైపాల్ రెడ్డి, శివాజీరావు, రాజేశ్వర్‌రావు, ముకుంద్‌రావ, కృష్ణారెడ్డి న్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



మర్కల్ శివారులో ప్రమాదానికి గురైన కారు (ఇన్‌సెట్‌లో ప్రణీత)

సదాశివనగర్, మే 11(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండలంలోని మర్కల్ శివారులో 44వ జాతీయరహదారిపై జరిగిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదిలాబాద్‌జిల్లా కంఠం గ్రామానికి చెందిన ప్రణీత(19) మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కంఠం గ్రామానికి చెందిన అమూల్ రావత్ తన భార్య ప్రణీతతో కలిసి ఆదిలాబాద్ నుండి విశాఖపట్నంకు తన కారులో వెళ్తుండగా సదాశివనగర్ మండలంలోని మర్కల్ శివారులో మిషన్ భగీరథ సమీపంలో ముందు వెళ్తున్న వేరే వాహనాన్ని తప్పించబోయి కారుఅదుపు తప్పి రోడ్డుపై ఏర్పాటు చేసిన ఇనుపగ్రిల్స్‌కు తగిలి బోల్తా పడి పల్టీలు కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో ప్రణీత తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతతిచెందగా రావత్ సీట్ బెల్టు పెట్టుకోవడంతో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకుని సురక్షితంగా బయట పడ్డా డని తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘట నస్థ లానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వడ్ల శ్రీధర్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఓదార్చుతున్న దృశ్యం

మాచారెడ్డి, మే 11(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన బాంబుపేలి మృతిచెందిన పాల్వంచ మండల కేంద్రానికి చెందిన వడ్ల శ్రీధర్ కుటుంబసభ్యులను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడి ఓదార్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని, శ్రీధర్ కుటుంబసభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దామరంచలో ఉచిత వైద్య శిబిరం



దామరంచలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బీర్కూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దామరంచ, రైతు నగర్ గ్రామాలలో ఆదివారం సెవెన్ హిల్స్ హాస్పిటల్, బోధన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 2 వందల మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విండో అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ గంగారాం, గ్రామ పెద్దలు. స్థానిక నాయకులు కాశిరాం, తోట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బోనాల్ యువతి హైదరాబాద్‌లో ఆత్మహత్య

లింగంపేట, మే 11 (ఆంధ్రజ్యోతి):మండలంలోని బోనాల్ గ్రామానికి చెందిన కుచలకంటి సుచరిత(22) హైదరాబాద్‌లోని గండి మైసమ్మ ప్రాంతంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సుచరితతో పాటు కుటుంబ సభ్యులు తండ్రి కుచల కంటి కాశీరాం తల్లి సాయవ్వలు కొంత కాలం క్రితం హైదరాబాద్‌లోని గండి మైసమ్మ ప్రాంతంలో బతుకుదెరువు కోసం వెళ్లారు. రెండు మూడు నెలల క్రితం కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తిరిగిరాగా సుచరిత ఒక్కతే అక్కడ ఒక ప్రయివేటు కంపెనీలో పనిచేస్తూ అద్దె ఇంట్లో ఉంటుంది. శనివారం రాత్రి సుచరిత తను ఉంటున్న ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం రాగా కుటుంబ సభ్యులు ఆదివారంహైదరాబాద్‌కు తరలివెళ్లారు. సుచరిత ఆత్మహకు ప్రేమ వ్యవహారమే కారణమని గ్రామస్తులు అంటున్నారు.

రాత్రివేళలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాజంపేట,మే 11(ఆంధ్రజ్యోతి):గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామాలలో కొత్తవారు, అనుమానితులు రాత్రివేళలో తిరుగుతే వారిని విచారించాలని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. పగలు ఎవరైన వార్డులలో తిరిగినట్లు కనిపిస్తే సమాచారం అందించాలని తెలిపారు.

నేడు ఐలాపూర్‌లో కుస్తీ పోటీలు

లింగంపేట,మే 11 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఐలాపూర్‌లో దుర్గమ్మ ఆలయం వద్ద సోమవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. దుర్గమ్మ ఆలయ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రారంభమైన ఉత్సవా లు సోమవారం కుస్తీ పోటీలతో ముగుస్తాయని వారు తెలిపారు. చివరి కుస్తీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా మూడు తులాల వెండి కడియం, ద్వితీయ బహుమతిగా రెంబడు తులాల వెండి కడియం బహుమతిగా ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల వస్తాదులు పోటీలో పాల్గొనాలని వారు తెలియజేశారు.

పది ఫలితాల్లో పట్టు నిలుపుకున్న కాటేపల్లి పాఠశాల

● గత మూడు సంవత్సరాల నుంచి100శాతం ఉత్తీర్ణత ● ఉపాధ్యాయుల కృషితో ఉత్తమ ఫలితాలు



కాటేపల్లి ఉన్నత పాఠశాల భవనం ఇదే..

పెద్దకొడప్‌గల్, మే11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి ఉన్నత పాఠశాల గత మూడు సంవత్సరాలుగా పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి తన పట్టు నిలుపుకుంది. మండలంలో పెద్ద కొడప్‌గల్, వడ్లం, బాలికల గురుకుల పాఠశాల, కాటేపల్లి ఉన్నత పాఠశాలలు ఉంటాయి. కాటేపల్లి పాఠశాలలో కాటేపల్లి గ్రామంతో పాటు కాటేపల్లి తండాకు చెందిన విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తారు. 10 తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇటీవల విడుదలైన ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలతో పాటు, గ్రామస్తుల అభినందనలు అందుకున్నారు.

● గత మూడేళ్ళుగా 100శాతం ఉత్తీర్ణత

కాటేపల్లి పాఠశాల 10 ఫలితాల్లో గత మూడేళ్ళుగా 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తుంది. 2022-23 సంవత్సరంలో 24 మంది విద్యార్థులకు గాను 24 మంది ఉత్తీర్ణులు కాగా 100శాతం ఉత్తీర్ణత నమోదయింది. 2023-24 సంవత్సరంలో 17 మంది విద్యార్థులకు గాను 17 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఈ సంవత్సరం 27 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో100శాతం ఉత్తీర్ణత నమోదైంది.ఈ సారి 10వ ఫలితాల్లో పాఠశాలకు చెందిన అబ్బనబోయిన లావణ్య 516 మార్కులతో పాఠశా లలో ప్రథమ స్థానం, 499 మార్కు లతో రబాద్యశ్రీరామ్ రెండో స్థానంలో నిలిచారు.

● ప్రణాళిక బద్దంగా పరీక్షలకు తయారు

పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మంచి మా ర్కులు సాధించేందుకు గాను ప్రణాళిక బద్దంగా ముందుకు సాగారు. విద్యార్థులు బోధన సరియైన సమయంలో పూర్తి చేసి రివిజన్ క్లాసులు నిర్వహించారు. దీంతో పాటుగానే చివరి నెలల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు, వెనుకబడిన విద్యార్థులు ఏ విషయంలో వెనుకంజ లో ఉన్నారో గుర్తించి, అటువంటి వారికి ఆ సబ్జెక్ట్‌లో ప్రత్యేక బోధన చేశారు. ఒక్కో ఉపాధ్యాయుడు 4 విద్యార్థుల చొప్పున విభజించుకుని ఉదయం 4 గంటలకే నిద్ర లేపి చదివించడం, మోటివేషన్ తరగతులు నిర్వహించడం,ప్రతిరోజు రివిజన్ తర్వాత స్లిప్ టెస్ట్‌లు పెట్టడం లాంటివి చేయడంతో పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించామని ఉపాధ్యాయ బృం దం తెలిపారు. తమ హయాంలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయ బృందం హర్షంవ్యక్తం చేస్తున్నారు.



లావణ్య



శ్రీరామ్



హెచ్‌ఎం ప్రవీణ్

● 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉంది

పాఠశాల విద్యార్థులు 10 ఫలితాల్లో 100 శాతంఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉంది.100 శాతం ఉత్తీర్ణత సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయులు పాత్ర చాలా ఉంది. గ్రామస్తుల,ఉపాధ్యాయుల సహకా రంతో ఈ విజయం సాధించాం. కాటేపల్లి పాఠ శాల గత మూడు సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాం. రానున్న విద్యాసంవత్సరంలో కూడ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తాం.

ఎప్‌సెట్ ఫలితాల్లో బాన్సువాడ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం



శ్రీ శౌర్య



మహేష్



ర్యాల తేజస్విని

బాన్సువాడటౌన్ , మే 11 (ఆంధ్రజ్యోతి) : ఎప్‌సెట్ ఫలితాల్లో బాన్సువాడ పట్టణానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాతబాన్సువాడకు చెందిన అర్షపల్లి సాయిరెడ్డి దంపతుల కూతురైన అర్షపల్లి శ్రీశౌర్య 92.05 మార్కులతో 905 ర్యాంకును సాధించింది. ఎల్‌కేజీ నుండి ఆరవ తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసించి , ఆ తర్వాత 10 తరగతి వరకు మోడల్ పాఠశాలలో చదివి 9.8 జీపీఏ , ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణ మల్లంపేట్ కళాశాలలో చదువుతూ 992 మార్కులను సాధించింది. మొదటి నుంచి విద్యపై ఆసక్తి , తల్లిదండ్రుల సహకారం , గురువుల శిక్షణతోనే తాను 905 ర్యాంకు కైవసం చేసుకున్నట్లు శౌర్య తెలిపింది.

● మామిళ్ల అక్షయకు 1855వ ర్యాంకు

బాన్సువాడ పట్టణానికి చెందిన మామిళ్ల ప్రమోద్‌రెడ్డి దంపతుల కూతురు మామిళ్ల అక్షయఎప్‌సెట్ ఫలితాల్లో 83.87 మార్కులతో 1855వ ర్యాంకును సాధించింది. తనకు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు , తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

● ర్యాల తేజస్వినికి 3400వ ర్యాంకు

పట్టణంలోని పాతబాన్సువాడకు చెందిన ర్యాల తేజస్విని ఎప్‌సెట్ ఫలితాల్లో 3400వ ర్యాంకును సాధించింది. 1నుంచి 10వ తరగతి వరకు బాన్సువాడ ప్రైవేటుపాఠశాలలో విద్యనభ్యసించి తన సత్తా చాటుకుంది. ఇంటర్మీడియట్ నారాయణ మల్లంపేట్ కాలేజీలో చదువుతూ 990 మార్కులను సాధించింది. తాజాగా ఎప్‌సెట్ ఫలితాల్లో 3400 ర్యాంకును సాధించడం పట్ల విద్యార్థినిని అందరూ ప్రత్యేకంగా అభినందించారు.

కామారెడ్డిటౌన్: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాల విద్యార్థులు ఎప్‌సెట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభకనభరిచినట్లు కళావాల డైరెక్టర్ బాలాజీరావు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీవిభాగంలో గొలివడ్ల నవదీప్ 3443 ర్యాంకు, సర్వత్ ఫాతిమా మసిర 3850ర్యాంకు,సాయి రిశ్వితరెడ్డి 4265 ర్యాంకు, భాగ్యలక్ష్మీ 6001ర్యాంకు, మస్సీరా మలిహ 6399 ర్యాంకు,బిలాల్ 9177 ర్యాంకు,రిత్విక్ 9965 ర్యాంకు,ఇంజనీరింగ్ విభాగంలో సీహెచ్ శివకార్తిక్ 6979 ర్యాంకు సాధించారని తెలిపారు.

బాన్సువాడ: ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో పాత బాన్సువాడకు చెందిన ర్యాల సరిత- ప్రమోద్ రెడ్డిల కుమార్తె తేజస్విని 3419 ర్యాంకు సాధించి సత్తాచాటారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు అక్షర విద్యాలయం, 6 నుండి 10వ తరగతి వరకు వాసవి పాఠశాల, ఇంటర్ హైదరాబాద్‌లోని నారాయణ కళాశాలలో పూర్తి చేశారు. ఎప్‌సెట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించినందుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

పెద్ద కొడప్‌గల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన టిజి ఎప్‌సెట్ ఫలితాల్లో పెద్ద కొడప్‌గల్ గ్రామానికి చెందిన మహేష్ సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో 240 ర్యాంక్ సాధించారు. పెద్ద కొడప్‌గల్ గ్రామానికి చెందిన శాను- రాంసింగ్‌ల కుమారుడైన మహేష్ ఎల్‌కేజి నుండి 6వ తరగతి పిట్లం బ్లూబెల్స్ పాఠశాలలో, 7వ తరగతి నుండి 10 తరగతి కూకట్‌పల్లి ప్రతిభ విద్యానికేతన్, ఇంటర్ మాదాపూర్ విట్‌జి అకాడమీలో పూర్తి చేశారు. ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో టిజిఎప్‌సెట్ పరీక్షలు రాయగా ఆదివారం విడుదల అయిన ఫలితాల్లో మహేష్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 240వ ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా మహేష్ ఆంధ్రజ్యోతి తో మాట్లాడుతు రాష్ట్ర స్థాయిలో టిజిఎప్‌సెట్‌లో 240వ ర్యాంక్ రావడం సంతోషంగా ఉందని, దీంతో పాటుగానే ఇటీవలే నీట్ పరీక్ష వ్రాయడం జరిగిందని అందులో మంచి ర్యాంక్ సాధించి పేరున్న కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడమే తన లక్ష్యమని తెలిపారు. డాక్టర్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు.

రోడ్డుపై పాకిస్థాన్ జెండా తొక్కుతూ నిరసన



నిరసన తెల్పుతున్న దృశ్యం

భిక్కనూరు, మే 11(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్ వక్రబుద్ధిని నిరసిస్తూ భిక్కనూరు మండలంలోని టోల్‌ప్లాజా వద్ద 44వ జాతీయరహదారిపై భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాకిస్థాన్ జెండాను అతికించి తొక్కుతూ నిరసన తెలిపారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు శ్రీరాం వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్ మాట్లాడుతూ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్నిగంటల్లోనే దానిని ఉల్లంగిస్తూ అమాయక భారత్‌పై డ్రోన్లను ఉపయోగించడం, నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరపడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. పాకిస్థాన్‌కు రోజులు దగ్గర పడ్డాయని దేశం యావత్తు దేశ త్రివిధ దళాలకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణమా.. డంపింగ్ యార్డా?



డంపింగ్ యార్డును తలపిస్తున్న క్రీడాప్రాంగణం

నస్రుల్లాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మీర్జాపూర్ క్రీడా ప్రాంగణం డంపింగ్ యార్డును తలపిస్తుంది. వేసవి కాలం సెలవులలో విద్యార్థులకు క్రీడలు ఆడటానికి ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం చుట్టూ చెత్తచెదారం నిండిపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. క్రీడా ప్రాంగణం కాస్త డంపింగ్ యార్డుగా దర్శనమిస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణం చుట్టు ఉన్న చెత్తచెదారం తొలగించాలని కోరుతున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

గాంధారి,మే 11(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తలనారాయణ, సిద్దం,సింగసాని శాంతప్ప,సింగసాని నాగభూషణం లకు ఇంటింటికి వెళ్లి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదే శాల మేరకు అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరమేష్, ముదెల్లి సింగిల్‌విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్, సాయిబాబా, సింగసాని నారాయణ, పెద్దమల్లయ్యకాశీరాం తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెల వితరణ

సదాశివనగర్, మే 11(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండలం అమర్లబండ గ్రామంలోని కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుని కుటుంబానికి డైరీ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తెమెట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ సూపర్‌వైజర్ రాకేష్, అధ్యక్షుడు నందివాడ విఠల్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పడం అభినందనీయం



లింగంపల్లిలో పూజలు నిర్వహిస్తున్న పైడి ఎల్లారెడ్డి

సదాశివనగర్, మే 11(ఆంధ్రజ్యోతి): చిన్నారులకు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పడంతో పాటుగా భక్తిభావం పెంపొందించడం అభినందనీయమని శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి అన్నారు. మండలంలోని లింగంపల్లి కృష్ణమందిరంలో వారంరోజుల పాటు నిర్వహిస్తున్న బాలసంస్కార్ కార్యక్రమానికి ఆదివారం ఆయన హాజరై ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో దేశం, ధర్మం గురించి తప్పకుండా నేర్చుకోవా లని, చిన్నప్పుడు ఎలాగైతే పెరుగు తామో దాన్నిబట్టి మన ప్రవర్తన ఉంటుందన్నారు. ఇలాంటి శిబి రాల ద్వారా ఎంతో మంది పిల్లల ను మన సంస్కృతికి దగ్గర చేయ డంలో ముఖ్య పాత్ర పోషిస్తూ భగ వద్గీత పఠనము పిల్లలచే చేయిం చడం గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా శక్తి ఇంచార్జి హేమరెడ్డి, బీజేపీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి లింగారావు, శిబిరం నిర్వాహకులు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దోమకొండలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దోమకొండ,మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ఆదివారం జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలకు 1994-95 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.వివిధ ప్రాంతాలలో వివిధ హోదాలలో ఉంటున్న విద్యార్థులు దోమకొండకు చేరుకుని ఉపాధ్యాయులను సన్మానించి, పాత జ్ఞాపకాలను నేమరు వేసుకుని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పండరినాథ్, పూర్వ విద్యార్థులు శేఖర్,కడారి రమేష్, బొమ్మెర శ్రీనివాస్, పాలకుర్తి శేఖర్, బీసు సతీష్, పబ్బ ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, లింగ హరి, రవీందర్‌రెడ్డి, నాగభూషణం,సంతోష్, రాజు, చెన్నుగారి నర్సింలు, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, విపుల్, సునీల్, రాజేందర్, గోపాల్,రాజు, రవి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం త్రివేణి పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 2004-2005 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, పూర్వ విద్యార్థులు కర్రోల్ల రమేష్‌గౌడ్, గంట లలిత్, రాజు, దేవేందర్, సరిత, కర్రోల్ల గీత, భార్గవి, లావణ్య, ఫరూక్, సూరజ్, గోవర్ధన్, మనోహర్‌రావు, ఇమ్రాన్ ఖాన్, గట్టయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 2004-2005 పూర్వ విద్యార్థులు

నాగిరెడ్డి పేటలో..



ఆత్మీయ సమ్మేళనంలో 2010-11 పూర్వ విద్యార్థులు

నాగిరెడ్డిపేట్, మే 11 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ద్వారా 14 సంవత్సరాలు తర్వాత పూర్వ విద్యార్థులు ఒక చోటు కలుసుకుని తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అలనాటి గురువులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్, ఉమాదేవి, రాజ్యలక్ష్మి, వెంకటరమణ, వరలక్ష్మి,సుష్మలను ఘనంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంఏ వజాద్, రాకేష్, ప్రీతి రెడ్డి సుదర్శన్, మాణిక్యం, సోహైల్, ఆరిఫ్, అన్వర్ పాల్గొన్నారు.

నల్లపోచమ్మ భాగవతం నాటక ప్రదర్శన

బీర్కూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నల్లపోచమ్మ నాటక ప్రదర్శన శనివారం రాత్రి ప్రారంభం అయింది. ఈ నాటకం మూడు రోజుల పాటు 10,11,12 తేదీల వరకు కొనసాగుతుందని నల్లపోచమ్మ నాటక కళామండలి సభ్యులు తెలిపారు. నాటక ప్రదర్శన శనివారం రాత్రి 9 గంటలకు ప్రారంభమై ఆదివారం తెల్లవారుజామున 5 గంటల వరకు సాగింది. జాంబవంతుడు రావడం నుండి పార్వతీ దేవి నాగేంద్రునికి శాపం పెట్టడం వరకు మొదటిరోజు నాటకం ప్రదర్శించారు. నాటకం చూడటానికి స్థానికులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.నాటక ప్రదర్శనలో సన్నివేశాలు,కళాకారుల వేషాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆది, సోమ రెండు రోజుల పాటు ప్రదర్శన కొనసాగనుంది.

మద్నూర్‌లో నేటి నుంచి రథోత్సవ కార్యక్రమాలు



ముస్తాబైన రథం

మద్నూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ మందిరం ఆధ్వర్యంలో బుద్ధ పౌర్ణిమను పురస్కరించుకుని ఆనవాయితీగా రెండు రోజుల పాటు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సోమ, మంగళ వారాలు రెండు రోజులు పాటు జాతర, రథం ఊరేగింపు, కుస్తీపోటీలు నిర్వహిస్తుంటారు. సోమవారం అర్ధరాత్రి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా రథాన్ని ఊరేగిస్తారు. రథాన్ని లాగడానికి యువకులు పోటీ పడుతుంటారు. అదే విధంగా మంగళవారం సాయంత్రం లక్ష్మీనారాయణ మందిరం నుండి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా రథాన్ని ఊరేగిస్తారు. అదేరోజు కుస్తీపోటీలను నిర్వహించ డానికి నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. రథోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలతో పాటు, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావ్, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌లు హాజరుకాన్నట్లు నిర్వహకులు తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఆస్పత్రిపై రెడ్‌క్రాస్ చిహ్నం ఏర్పాటు

మద్నూర్ , మే 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రులపై రెడ్ క్రాస్ చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. ఇండియా , పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆస్పత్రి భవనాలపై అధికారులు రెడ్‌క్రాస్ చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో శత్రు దేశాలు ఆస్పత్రులపై ఎలాంటి దాడులు చేయవద్దని ఆకాశ మార్గం నుంచి రెడ్ క్రాస్ చిహ్నం కనిపించేలా ఏర్పాటు చేశారు. జెనీవా ఒప్పందం మేరకు ఆస్పత్రులపై దాడులు చేయవద్దని నిబంధన ఉన్న నేపథ్యంలో రెడ్‌క్రాస్ చిహ్నం ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - శుభం

ప్రియా 70 - జగదేక వీరుడు అతిలోక సుందరి

ప్రియా 35 - సింగిల్

బాన్సువాడ

మహేశ్వరి - హిట్ 3

వెంకటేశ్వర - సీఎం పెళ్లాం



చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	110	150	180
వెన్‌కాబ్(కిలో)	130	160	190

